



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి



సోమవారం 26 జనవరి 2026 6 పేజీలు


## నిజామాబాద్ గడ్డమీద
# కాంగ్రెస్ జెండా



### - మేయర్ సీటును కైవసం చేసుకుంటాం
### - రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి మేయర్ పదవిని కైవసం చేసుకుంటామని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. నిజామాబాద్ మున్సిపాల్ కార్పొరేషన్ ఎన్నికల సమీక్ష సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ, గత ప్రభుత్వం దశాబ్దం కాలం నగరాభివృద్ధిని నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత నిజామాబాద్ నగరంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు



కొనసాగుతున్నాయని తెలిపారు. నిజామాబాద్ నగరంలోని అన్ని డివిజన్‌లు, అలాగే నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని ఆరు డివిజన్లలో కాంగ్రెస్ జెండా ఎగరేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. కార్పొరేటర్ అభ్యర్థులకు టికెట్లు ఎవరికి వచ్చినా సమన్వయంతో పనిచేసి విజయం సాధించాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధి పథకాలు, అమలు చేస్తున్న కార్యక్రమాలను ఓటర్లకు చేరవేయాల్సిన అవసరాన్ని ఎత్తిచూపారు. ఈ (మిగతా 2లో)

## అంగరంగ వైభవంగా వెంకటేశ్వర కల్యాణ మహోత్సవం



సూర్య రెంజల్ 2లో






## రిపబ్లిక్‌డే వేడుకకు ముస్తాబైన పోలీస్ పరేడ్ గ్రౌండ్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:**



జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించనున్న గణతంత్ర దినోత్సవ వేడుకల కోసం అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. కలెక్టర్ ఇలా త్రిపాఠి ముఖ్య అతిథిగా విచ్చేసి, ఉదయం 9.00 గంటలకు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించనున్నారు. రిపబ్లిక్ డే వేడుకకు ప్రజా ప్రతినిధులు, పుర ప్రముఖులు విచ్చేయనున్న నేపథ్యంలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఇటీవలే అధికారులతో నిర్వహించిన సమీక్షలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ సూచించారు. వేదిక, ఎగ్జిబిషన్ స్టాల్స్, శకటాల ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు తదితర ఏర్పాట్ల గురించి సంబంధిత శాఖల అధికారులతో ఐ.డీ.ఓ.సీలో సమావేశం నిర్వహించి కీలక సూచనలు చేశారు. ఈ మేరకు సంబంధిత అధికారులు పోలీస్ పరేడ్ మైదానంలో విస్తృత ఏర్పాట్లు చేశారు.








26th JANUARY | HAPPY REPUBLIC DAY



# విత్తన,విద్యుత్,వి బి జీ రామ్ జీ బిల్లు లను తక్షణమే రద్దు చేయాలి

## - ఏ ఐ కె ఎం ఎస్ జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య

**సూర్య ఇందూర్:**

,రైతు,ప్రజా,గ్రామీణ పేదలను నిరంకుశంగా అణిచివేసే,ఉపాధికి దూరం చేసే, అభివృద్ధి నిరోధక బీ జే పీ మోడీ ప్రభుత్వం ముందుకు తెచ్చి అమలుకు పూనుకుంటున్న ప్రజా వ్యతిరేక బిల్లులను తక్షణమే రద్దు చేయాలని అఖిల భారత రైతు-కూలీ సంఘం ాా×ఖమీా జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య కేంద్రంలోని మోడీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మోపాల్ మండల కేంద్రం లొ పెట్టిన ప్రెస్ మీట్ లో అఖిల భారత రైతు కూలీ సంఘం ాా×ఖమీా జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య మాట్లాడుతు. సంయుక్త కిసాన్ మోర్చ(ఎస్ కే ఎం)లు ఇచ్చిన పిలుపు మేరకు ,విద్యుత్ సవరణ బిల్లు,విత్తన బిల్లు,ఉపాధి హామీ చట్టం పథకాన్ని రద్దు చేసే బిల్లులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకం లో రాష్ట్రాలపై అదనపు ఆర్థిక భారాలను మోపడం అంటే ఇప్పటివరకు అమలు అవుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దు



చేయడంలో భాగమేనని స్పష్టం చేశారు.,రైతు, వ్యవసాయ కూలీల ప్రయోజనాలను ఏమాత్రం పరిగణనలోకి తీసుకోని బీ జే పీ మోడీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసే కుట్రలకు పూనుకున్నదని,సం,,లో 125 రోజులకు పెంచామని చెప్పి,వ్యవసాయ సీజన్ లో 60 రోజులు పనులను నిషేదిస్తున్నట్లు గా ఉన్నదని,మిగిలినవి 65 రోజులేనని అన్నారు.. విత్తన, విద్యుత్ బిల్లుల మూలంగా రైతులు తమకు నచ్చిన,తమ పొలాల్లో పండే విత్తనాలను ఎంచుకునే హక్కును హరించడంలో కుట్రలో భాగంగా కార్పోరేట్ సంస్థలకు విత్తనాల ఎంపిక,మోటార్ లకు మీటర్లను బిగించే విద్యుత్ సంస్కరణ బిల్లులను తేవడం అన్యాయం అని అన్నారు.రాష్ట్రం లొ రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులకు, ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరిస్తున్నారని వరన్నారు. ఆరు గ్యారంటీ ల అమలుతో పాటు 420 హామీలు అమలు చేయడం లేదని జిల్లాలో గల రెండు చెక్కర ఫ్యాక్టరీలు తెరిపిస్తామని ఇచ్చిన హామీ అమలు చెయ్యడం లేదని, గతం లొ ఉన్న దీ=ా కు ఈ ప్రభుత్వం కు తేడా లేదని అన్నారు.మంచిప్ప 21 ప్యాకేజి పనుల ప్రారంభించి నిజామాబాదు రూరల్ నియోజకవర్గం లోని గడ్కోల్ సెగ్మెంట్ లొని 84 వేల ఎకరాలకు నీళ్లందించాలని అందుకు 2000 వేల కోట్ల రూపాయలు నిధులను విడుదల చేయాలనీ వారు ప్రభుత్వం ని డిమాండ్ చేశారు.తెలంగాణ విత్తనభివృద్ధి సంస్థ కు బాకీ పడ్డ 450 కోట్లను విడుదల చేయాలనీ ప్రభుత్వాని కోరారు. ఈ సమావేశం లొ ాా×ఖమీా జిల్లా సహాయ కార్యదర్శి అగ్గు చిన్నయ్య, సాయిలు, దిలీప్,రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రూ.4.83 కోట్లతో సోనీ ఫంక్షన్ హాల్ సమీపంలో బ్రిడ్జి పనులకు భూమి పూజ

## - అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ

**సూర్య ఇందూర్:**

ఇందూరు నగరంలోని సోనీ ఫంక్షన్ హాల్ సమీపంలో సుమారు రూ.4 కోట్ల 83 లక్షల వ్యయంతో చేపట్టనున్న బ్రిడ్జి నిర్మాణ పనులకు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ శనివారం భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత 9--10 సంవత్సరాలుగా నిలిచిపోయిన ఈ బ్రిడ్జి నిర్మాణ పనులను అసెంబ్లీలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, నిధులు మంజూరు చేయించగలిగామని తెలిపారు. ఈ నిధులతో బ్రిడ్జి పనులకు మోక్షం లభించిందని పేర్కొన్నారు.బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే అమ్మ వెంచర్, రింగ్ రోడ్ ప్రాంతాలకు రాకపోకలు మరింత సులభమవుతాయని, అలాగే భవిష్యత్తులో



అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ అభివృద్ధికి కూడా అనుకూలంగా ఉంటుందని ఎమ్మెల్యే వివరించారు.ఇందూరు అర్బన్ నియోజకవర్గంలో ప్రస్తుతం ప్రతి డివిజన్‌కు కోటి రూపాయల చొప్పున చేపడుతున్న అభివృద్ధి పనులు కేవలం ఆరంభమేనని, రానున్న రోజుల్లో మరింత పెద్ద స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు. అభివృద్ధి పనుల్లో ఎక్కడా ఆలస్యం లేకుండా ఫాస్ట్ ట్రాక్‌లో పనులు పూర్తి చేయాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామని తెలిపారు. అలాగే ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులకు సంబంధించి కాంట్రాక్టర్లకు బిల్లులు వెంటనే మంజూరు చేసి పనులు నిరాటంకంగా సాగేలా సహకరించాలని డిమాండ్ చేశారు.ఇందూరు అర్బన్‌ను అభివృద్ధిలో ముందంజలో నిలిపే దిశగా నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గారు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమం మాజీ కార్పొరేటర్ న్యాలం రాజు ,బీజేపీ నాయకులు, ఎల్లమ్మ గుట్ట మున్నూరు కాపు సంఘం కమిటీ సభ్యులు అమ్మ వెంచర్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి అభివృద్ధి, మున్సిపల్ ఎన్నికలే లక్ష్యం

## - మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో షబ్బీర్ అలీ బేటీ

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

నిజామాబాద్ జిల్లా పర్యటనకు వెళ్తున్న రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి నలమాడ ఉత్తమ్ కుమార్ రెడ్డి, మార్గమధ్యలో కామారెడ్డి పట్టణం సిరిసిల్ల రోడ్డులోని దేశాయ్ బీడీ కంపెనీ గెస్ట్ హౌస్‌లో ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ తో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ భేటీలో జిల్లా అభివృద్ధి మరియు రాబోయే రాజకీయ పరిణామాలపై సుదీర్ఘంగా చర్చించారు.కామారెడ్డి జిల్లా రైతాంగానికి వరప్రదాయిని అయిన ప్రాణహిత-చేవెళ్ల సాగునీటి ప్రాజెక్టు పనుల పురోగతిపై ఈ సందర్భంగా చర్చ జరిగింది.జిల్లాలో సాగునీటి



రంగాన్ని బలోపేతం చేసేందుకు చేపట్టాల్సిన ఇతర అభివృద్ధి పనుల గురించి షబ్బీర్ అలీ మంత్రికి వివరించారు. పెండింగ్‌లో ఉన్న నీటిపారుదల ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు.

**- మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జైత్రయాత్ర....**

రాబోయే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఈ సమావేశం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించ ుకుందన్నారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా పని చేయాలని నేతలు నిర్ణయించారు. ?ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడం ద్వారా మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించాలని చర్చించారు. పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకుంటూ, క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా ముందుకు సాగాలని నిర్ణయించారు. ఈ సమా వేశంలో పలువురు కాంగ్రెస్ ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# నీటి ఎద్దడి నివారణకు చర్యలు

**సూర్య వేల్పూర్**

గత రెండు సంవత్సరాల నుంచి రామన్నపేట గ్రామంలో రెండు వాగుల దగ్గర ఉన్న మోటారు కాలిపోయి నందున మోటారు మరమ్మతులకు నోచుకోలేదు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్ బేల్దారి నవీన్ అలాగే వార్డ్ సభ్యులు చొరవ తీసుకుని మోటార్ మరమ్మతులు చేయడం చేయడంతో నీటి ఎద్దడి నివారణకు మార్గం సుముగామైంది. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలకు మంచినీటి సౌకర్యాలు ఇబ్బంది కలగకుండా కొత్త మోటార్ ను బిగించినట్లు తెలిపారు. నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవడం వల్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గోవర్దన్,వార్డు సభ్యులు శివరాజు,తదితరులు ఉన్నారు.



# నిజామాబాద్ గడ్డమీద కాంగ్రెస్ జెండా

(మొదటి పేజి తరువాయి)

సమావేశంలో రాష్ట్ర నీరుపారుదల శాఖ మంత్రి, సివిల్ సప్లై శాఖ మంత్రి మరియు మున్సిపల్ ఎన్నికల ఇంచార్జి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి, షబ్బీర్ అలీ, ఎమ్మెల్సీ వెంకట్, డీసీసీ అధ్యక్షుడు నగేష్ రెడ్డి, ఉర్దూ అకాడమీ సభ్యులు తహేర్ బిన్ హుందాన్, వ్యవసాయ కమిషన్ సభ్యులు గంగాధర్, రాష్ట్ర కోఆపరేటివ్ చైర్మన్ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా వెంకటేశ్వర కల్యాణ మహోత్సవం

**సూర్య రెంజల్ :**

రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. మండలంలోని కళ్యాపూర్ గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర ఆలయంలో రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకొని వెంకటేశ్వర కళ్యాణ మహోత్సవాన్ని వేద పండితుల మంత్రోచ్చరణల ద్వారా స్వామికి అభిషేకాలు పూజ కార్యక్రమాలను నిర్వహించి భక్తులు తిలకించే విధంగా కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగ ఘనంగా నిర్వహించారు. గత కొన్ని సంవత్సరాల నుండి గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఈ కళ్యాణ మహోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని భక్తుల ఏర్పాటు చేశారు. కళ్యాణోత్సవాన్ని ముగించుకొని సాయంత్రం పల్లకి సేవ చేపట్టడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. కళ్యాణ మహోత్సవానికి మండలంలోని చుట్టుపక్క గ్రామాల ప్రజలు, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రెమ్మ భానుచందర్, గ్రామ అభివృద్ధి కమిటీ నిర్వాకులు గ్రామ పెద్దలు, మహిళలు, యువతులు,యువకులు,భక్తులు పాల్గొన్నారు.

# రోడ్డు పై మట్టి తొలగింపు.

**సూర్య.బీర్కూర్.**



బీర్కూర్ మండల కేంద్రంలో ఆదివారం బీర్కూర్ - బాన్సువాడ రహదారి పై సర్పంచ్ ధర్మతేజ ఆదేశాలతో మట్టిని తొలగించారు.ఇటీవలే వరి నాట్లు సీజను కావడం తో కేజీ వీల్ ట్రాక్టర్లు రోడ్ పైకి రావడంతో రహదారిల పై మట్టి పేరుకుపోయి ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారని తెలుసుకొని అందులో భాగంగా గ్రామ పరిశుభ్రత లక్ష్యంగా గ్రామం లో రోడ్లు ను చెత్త, చెదారం ను తొలగిస్తున్నారు. ఈ నేపథ్యంలో బీర్కూర్ - బాన్సువాడ రహదారి పై మట్టి నీ తొలగించటం తో వాహనదారులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధర్మ తేజ , కార్యదర్శి గంగారం, పంచాయతీ సిబ్బంది ప్రవీణ్, బిఆర్ఎస్ నాయకులు శివకుమార్ యాదవ్,కొర్రీ కృష్ణ, సాయికుమార్, చామకూర రాజు, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# 77 గణతంత్ర దినోత్సవానికి ముస్తాబైన ఇందిరాగాంధీ స్టేడియం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా కేంద్రంలో స్థానిక ఇందిరా గాంధీ స్టేడియంలో 77వ గణతంత్ర దినోత్సవ కార్యక్రమాలకు సోమవారం రోజున జిల్లాల పాలనాధికారిఆశీష్ సంఘ్వాన్ చేతుల మీదుగా జెండా ఎగరనున్న ఇందిరా గాంధీ స్టేడియంలో ఏర్పాట్లు పూర్తయినట్టు అధికార వర్గాలు తెలిపాయి. ఈ సందర్భంగా ప్రత్యేక రంగులతో సభ ప్రాంగణం ప్రత్యేక లైన్లో ఏర్పాటు చేశారు. అంతేకాకుండా కార్యక్రమానికి వచ్చే ప్రత్యేక అతిథుల కొరకు ప్రత్యేక గ్యాలరీ తో పాటు ఆహ్వానితులకు సభా ప్రాంగణంలో ప్రత్యేక సీట్ల ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులు జెండా ఎగురవేసిన తర్వాత పలు సంస్కృతిక కార్యక్రమాలతో పాటు ప్రభుత్వ కార్యాలయాల్లో అత్యద్భుతంగా పనిచేసిన సిబ్బందికి మెరిట్ సర్టిఫికెట్లను పంపిణీ కి సిద్ధం చేశారు. అంతేకాకుండా ఈ సందర్భంగా ప్రత్యేక పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా పోలీసు వర్గాలు తెలిపాయి. ఏర్పాట్లను జిల్లా కామారెడ్డి ఆర్ డి ఓ తో పాటు తహసీల్దార్ ఇతర రెవెన్యూ సిబ్బంది ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. సోమవారం ఉదయం గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లు పూర్తయినట్లు అధికారులు తెలిపారు.

# ప్రజాస్వామ్యంలో ఎంతో విలువైన ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలి

**- జాతీయ ఓటరు దినోత్సవంలో వక్తల పిలుపు - ఓటింగ్ లో పాల్గొని భవితను నిర్దేశించుకోవాలని హితవు**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:**






ప్రజాస్వామ్యంలో ఎంతో విలువైన ఓటు హక్కును ఓటర్లు తప్పక వినియోగించుకోవాలని వక్తలు సూచించారు. పద్దెనిమిది సంవత్సరాలు నిండిన వారందరూ ఓటరుగా నమోదు కావాలని సూచించారు. 16వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమానికి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) అంకిత్ ముఖ్య అతిథిగా విచ్చేయగా, అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన అనంతరం భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ సందేశం వినిపించారు. ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకుంటామని అడిషనల్ కలెక్టర్ కిరణ్ కుమార్ ఓటర్లచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, రాజ్యాంగం ద్వారా ప్రసాదించబడిన ఓటు హక్కు ప్రజాస్వామ్య పరిరక్షణకు పునాదిగా నిలుస్తోందని గుర్తు చేశారు. ఎలాంటి అనుమానాలకు తావు లేకుండా ఎన్నికల సంఘం పకడ్బందీగా ఎన్నికలు జరిపిస్తోందని, ప్రతీసారి వినూత్న పద్దతులను ప్రవేశపెడుతూ ప్రజలలో చైతన్యాన్ని పెంపొందిస్తుందని అన్నారు. ఇందులో భాగంగానే ఈసారి మై ఇండియా – మై ఓటు నినాదంతో ఓటర్లను చైతన్య పరుస్తోందని అన్నారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో మనకు నచ్చిన నాయకులను ఓటు ద్వారా ఎన్నుకునే అవకాశం కేవలం ఓటు హక్కు ద్వారానే సాధ్యమని సూచించారు. పలు దేశాలలో ఓటింగ్ లేకుండా నియంతృత్వ పాలన జరుగుతోందని, అందుకు భిన్నంగా అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైనప్పటికీ భారత దేశంలో స్థానిక సంస్థలు మొదలుకుని పార్లమెంటు వరకు క్రమం తప్పకుండా పకడ్బందీగా ఎన్నికలు జరుపుకుంటున్నామని గుర్తు చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో, మంచి పాలకులను ఎన్నుకోవడంలో ప్రతి ఓటూ ఎంతో కీలకమైనదని అదనపు కలెక్టర్ అంకిత్ సూచించారు. అప్పుడే ప్రజాస్వామ్యం మరింతగా పరిఢవిల్లుతుందని సూచించారు. స్వాతంత్ర్యం సిద్ధించిన అనంతరం 1951లో అక్షరాస్యత తక్కువ ఉన్న సమయంలోనూ అందరినీ ఓటింగ్ లో భాగస్వామ్యం చేసేందుకు అప్పటి భారత ఎన్నికల కమిషనర్ సుకుమార్ సేన్ నేతృత్వంలో ఎలక్షన్ సింబల్ ను ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో జిల్లాలో ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందని, రానున్న మున్సిపల్ ఎన్నికలను కూడా అదే స్ఫూర్తితో నిర్వహించాలని, ఓటర్లు విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. 18 ఏళ్ళు నిండిన వెంటనే ఓటరుగా నమోదు అయ్యేలా ఎలక్షన్ కమిషన్ యువతకు వెసులుబాటు కల్పించిందని సూచించారు. ఎన్నికలలో ఎలాంటి ప్రలోభాలకు ప్రభావితం కాకుండా ఓటు వేయాలని పిలుపునిచ్చారు. అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) కిరణ్ కుమార్ మాట్లాడుతూ, జాతి, కుల, మత, లింగ, వర్ణ భేదాలు, బడుగు, బలహీన వర్గాలు అనే తేడా లేకుండా పద్దెనిమిదేళ్లు దాటిన పౌరులందరికీ రాజ్యాంగం ఓటు హక్కును ప్రసాదించిందని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు అనే ఆయుధంతో ఓటర్లు తమకు నచ్చిన వారిని పాలకులుగా ఎన్నుకునే అవకాశం రాజ్యాంగం కల్పించినందున, ఈ హక్కును ఓటర్లందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఓటు హక్కు ప్రాముఖ్యత, ఔన్నత్యం గురించి యువత ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో క్రమం తప్పకుండా ఓటు హక్కును వినియోగించుకుంటున్న సీనియర్ సిటిజన్లను, కొత్తగా నమోదైన యువ ఓటర్లను జిల్లా యంత్రాంగం తరపున జ్ఞాపికలు బహూకరించి సత్కరించారు. కొత్త ఓటర్లకు ఎన్నికల గుర్తింపు కార్డు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ సాయాగౌడ్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు బాలరాజు, నార్త్ తహసీల్దార్ విజయ్ కాంత్, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, విద్యార్థిని, విద్యార్థులు, అధిక సంఖ్యలో ఓటర్లు పాల్గొన్నారు.

# సర్పంచ్ ను సన్మానించిన కాంగ్రెస్ యువ నాయకుడు

**సూర్య,బీర్కూర్.**



ఇటీవల ఎన్నికైన బరంగేడిగి గ్రామ సర్పంచ్ రెంజర్ల అనిల్ కుమార్ ను కిష్టాపూర్ గ్రామ యువ కాంగ్రెస్ నాయకులు బుజ్జంల భాస్కర్ సన్మానించారు. భాస్కర్ మాట్లాడుతూ ఇటీవల నూతనంగా ఎన్నికైన సర్పంచులను సన్మానించడం జరిగిందని ఆయన తెలిపారు. మండలంలో విద్యావంతులైన యువకులు ఎన్నికలలో గెలవడం సంతోషకరమైన విషయమని, గ్రామంలో అభివృద్ధి చేయడం ఒక విద్యావంతులతోని సాధ్యమని గ్రామం అభివృద్ధి చెందాలంటే రాబోయే ఎన్నికల్లో విద్యావంతుల్ని ఎన్నుకోవాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ నర్సారెడ్డి,సాయి, శ్యాంసుందర్, బుజ్జంల మల్లేష్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి అండగా ముత్యాల సునీల్ కుమార్

**సూర్య బాల్కొండ /మెండోరా**



మెండోరా మండల కేంద్రానికి చెందిన చిట్టే చిన్న గంగారాం ఇటీవల నీటి కాలువలో కాలుజారి ప్రమాదవశత్తు మృతి చెందరు. ఇట్టి విషయంకాంగ్రెస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి ముత్యాల సునీల్ కుమార్ వెంటనే స్పందించి, మృతుని కుటుంబ ఆర్థిక పరిస్థితి గుర్తించి అయన 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసి మనవియతాను చాటారు. ముత్యాల సునీల్ కుమార్ చేసిన సహాయానికి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు,ఈ కార్యక్రమంలో మెండోరా గ్రామ సర్పంచ్ బుట్టడి ప్రమోద్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగారెడ్డి, మోహన్ రెడ్డీ, రాజన్న, అశోక్, రాజు, మౌలానా, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# జెండా గద్దె నిర్మించిన సర్పంచ్

**సూర్య బాల్కొండ**



బాల్కొండ మండలం వన్నెల్ బి ప్రైమరీ స్కూల్ లో జెండా ఎగరవేయడానికి గద్దలేక సతమతమవుతున్న వేళ వన్నెల్ బి గ్రామ సర్పంచ్ బక్కురు వినోద భూమేశ్వర్ ప్రధానోపాధ్యాయులు ఇందిరా అడగగానే తన సొంత ఖర్చుతో గద్దెల నిర్మించారు, గణతంత్ర పథకావిష్కారానికి గద్ద నిర్మించి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుని ఇంద్ర పాఠశాల తరపున ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లకు కృతజ్ఞతలు తెలిపారు.

# రథసప్తమి వేడుకల్లో పోచారం

**సూర్య బాన్సువాడ**



బాన్సువాడ నియోజకవర్గం బీర్కూర్ మండలం తిమ్మా పూర్ గ్రామ శివారులోని తెలంగాణ తిరుమల తిరుపతి దేవస్థానంలో రథసప్తమి పర్వ దినాన్ని ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భం గా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహా దారులు, బాన్సువాడ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి వెంకటేశ్వర స్వామివారిని దర్శించు కుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.రథసప్తమి సందర్భంగా స్వామివారిని సూర్యప్రభ వాహనంపై మాడ వీదుల్లో ఘనంగా ఊరేగిం చారు. తిమ్మాపూర్ కోలాట బృందం ఆధ్వర్యంలో జరిగిన ఈ ఊరేగింపులో భక్తుల సందడి ప్రత్యేక ఆకర్షణగా నిలిచిం ది. కార్యక్రమంలో పోచారం శ్రీనివాసరెడ్డి స్వయంగా ట్రాక్టర్ నడుపుతూ ఊరేగిం పులో పాల్గొనడం భక్తుల్లో ప్రత్యేక ఉత్సాహాన్ని నింపింది.అనంతరం బాన్సువాడ పట్టణంలోని 6వ,7వ, 13వ వార్డుల్లో పోచారం పర్యటించి స్థానిక ప్రజలతో ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ శ్రీ కాసుల బాలరాజు,మాజీ డీసీసీబీ ఛైర్మెన్ పోచారం భాస్కర్ రెడ్డి కూడా పాల్గొని ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ప్రతి వార్డు నుంచి సమర్థవంతమైన నాయకులను ప్రజలే ఎన్ను కోవాలని, అటువంటి నాయ కులకు తమ పూర్తి మద్దతు ఉంటుందని వారు తెలిపారు. వారిని భారీ మెజారిటీతో గెలిపిస్తే రానున్న రోజుల్లో ఆయా వార్డులతో పాటు బాన్సువాడ పట్టణాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించవచ్చని పేర్కొన్నారు

# ఓటు హక్కు వజ్ర ఆయుధం లాంటిది

**సూర్య రెంజల్**




ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని తాహసిల్దార్ శ్రావణ్ కుమార్ అన్నారు. ఆదివారం రెంజల్ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం నుండి కేజీబీవీ విద్యార్థులతో కలిసి జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... రాజ్యాంగం ద్వారా అందించబడిన ఓటు హక్కును ప్రజాస్వామ్య పరిరక్షణ కొరకు పునాదిగా నిలుస్తుంది అన్నారు. ఓటు హక్కు ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఆంజనేయులు, జూనియర్ అసిస్టెంట్ గౌతమ్, తాహసిల్దార్ కార్యాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# గాంధీ విగ్రహానికి రంగులు వేసిన సర్పంచ్


**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని నల్లమడుగు గ్రామంలో 77 వ గణతంత్ర దినోత్స వం పురస్కరించుకొని ఆదివారం జాతిపిత మహాత్మ గాంధీ విగ్రహానికి గ్రామ సర్పంచ్ తహసీన్ షరీఫ్ రంగులు వేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ స్వాతంత్రం తీసుకువచ్చిన గాంధీజీ బాటలో మనందరం నడుస్తూ ఆ మహాత్ముని జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని యువతకు సూచించారు.గణతంత్ర దినోత్సవంలో ప్రజలు,యువత పాల్గొని దేశ నాయకులను స్మరించుకుంటు నివాళులు అర్పించాలన్నారు.గ్రామంలో జాతీయ జెండాను ఎగరవేస్తూ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలని ఆయన గ్రామస్తులకు పిలుపునిచ్చారు.

# మాజీ ఎమ్మెల్యే లింగారెడ్డి గారి కిషన్ రెడ్డి 28 వర్ధంతి వేడుకలు

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులుకీర్తిశేషులు లింగారెడ్డి గారి (లొంకలపల్లి )కిషన్ రెడ్డి 28వ వర్ధంతి సందర్భంగా ఆదివారం పెద్ద మజీద్ వద్దఆయన అభిమానులు ఎమ్మెల్యే కిషన్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం ఆయననుస్మరిస్తూ శ్రద్ధాంజలి ఘటించారుఈ సందర్భంగా వారు ఆయన గురించిమాట్లాడుతూ గత స్మృతులను గుర్తుకుతెచ్చుకొనిగద్గద స్వరంతోమాట్లాడుతూ ఆయన మనలో లేకున్నాఆయనచేసిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని ఈ సందర్భంగా తెలిపారుఈ కార్యక్రమంలోగాండ్ల పాపన్న, కడపల గుండన్న,తమ్మలి రమేష్ తోపాటు తదితరులు పాల్గొన్నారు

# కామారెడ్డి అభివృద్ధిని విస్మరించిన ఎమ్మెల్యే

## - అభివృద్ధి కాంగ్రెస్ తోనే..... ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి అభివృద్ధిని విస్మరించిన ఎమ్మెల్యే.. నిలదీయాల్సిన సమయం వచ్చింది: షబ్బీర్ అలీ కామారెడ్డి పట్టణ సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ స్పష్టం చేశారు. ఆదివారం పట్టణంలోని 19, 42, 43, 48 మరియు 49వ వార్డులలో సుమారు రూ. 2.5 కోట్లతో చేపట్టనున్న బీటీ రోడ్లు, సిసి రోడ్లు, కల్వర్టుల నిర్మాణంతో పాటు, అమృత్ పథకం కింద తాగునీటి పైపులైన్ల విస్తరణ పనులకు ఆయన శంకుస్థాపన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో షబ్బీర్ అలీ గారు మాట్లాడుతూ పట్టణ అభివృద్ధిపై నిర్లక్ష్యం కామారెడ్డి నియోజకవర్గ ప్రజలు ఎంతో నమ్మకంతో గెలిపిస్తే, కామారెడ్డిలో ఎమ్మెల్యే పట్టణ అభివృద్ధిని పూర్తిగా పక్కన పెట్టేశారు. ప్రజల సమస్యలను పరిష్కరించడం కంటే రాజకీయ ప్రయోజనాలకే ఆయన ప్రాధాన్యత ఇస్తున్నారు. పట్టణంలో మౌలిక సదుపాయాల కల్పనలో ఆయన వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోంది.ప్రజా ప్రతినిధిగా అందరినీ సమ దృష్టితో చూడాల్సింది పోయి,



ఆయన కేవలం ప్రోటోకాల్ కులాలు, మతాలకు మాత్రమే ప్రాధాన్యమిస్తూ వర్గాల మధ్య విభేదాలు సృష్టిస్తున్నారు. సమాజంలో సామరస్యాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరించడం ఒక ఎమ్మెల్యేకు తగదు. కేంద్రం నుండి నయాపైసా తేలేదు కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ, కామారెడ్డి పట్టణ అభివృద్ధికి అర్థ రూపాయి కూడా ఆయన తీసుకురాలేదు. తాను చేసిన పనులు, సాధించిన అభివృద్ధిని చూయించి ఓట్లు అడగాలి కానీ, అభివృద్ధి చేయకుండా ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారు. ప్రజలు ఆయన డ్రామాలను గమనిస్తున్నారు. ఓట్లు అడగడానికి వస్తే నిలదీయండి "ఎన్నికల సమయంలో సొంత నిధులతో పట్టణాన్ని అభివృద్ధి చేస్తానని గొప్పలు చెప్పారు. సొంత నిధులతో చేస్తా అన్న అభివృద్ధి ఎటు పోయిందో మున్సిపల్ ఎన్నికల్లో ఓట్లు అడగడానికి వచ్చినప్పుడు ప్రజలంతా ఆయనను నిలదీయండి. మాటలు చెప్పడం కాదు, చేతల్లో చూపాలని ప్రజలు ప్రశ్నించాలి. ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ అధికారులు, వార్డు కౌన్సిలర్లు మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాలభైరవ స్వామి ఆలయంలో రథ సప్తమి సందర్భంగా ప్రత్యేక పూజలు

## - ఈస్సన్నపల్లి కాలబైరవ స్వామి అభివృద్ధి కమిటీ - చైర్మన్ చింతల శంకర్ నేత

**సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి**



రథ సప్తమి పర్వదినాన్ని పురస్కరించుకుని కామారెడ్డి జిల్లా ప్రజలందరికీ ఇసనపల్లి (రామారెడ్డి ) కాలభైరవ స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ చింతల శంకర్ నేత ఆదివారం హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. సూర్య భగవానుడి అనుగ్రహంతో ప్రజలందరి జీవితాల్లో ఆరోగ్యం, శాంతి, సుఖసమృద్ధులు వెల్లివిరియా లని ఆయన ఆకాంక్షించారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన రథ సప్తమి పర్వదినం ప్రకృతి పట్ల గౌరవాన్ని, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని గుర్తు చేస్తుందని ఇసనపల్లి (రామారెడ్డి) మండలంలోని కాలభైరవ స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ చింతల శంకర్ నేత పేర్కొన్నారు . సూర్యుడు సమస్త జీవరాశికి జీవనాధారమని, ఆయన కిరణాలు ప్రపంచానికి వెలుగునిచ్చే శక్తిగా నిలుస్తాయని అన్నారు.ఈ పవిత్ర దినం సందర్భంగా రైతాంగానికి మంచి పంటలు పండాలని, యువతకు విస్తృత ఉపాధి అవకాశాలు కలగాలని, కామారెడ్డి జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని స్పష్టం చేశారు.రథ సప్తమి పర్వదినం కామారెడ్డి జిల్లా ప్రజల జీవితాల్లో కొత్త ఆశలు, సానుకూల మార్పులు తీసుకు రావాలని కోరుకుంటూ, ప్రజలందరూ ఐక్యతతో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ శుభసందర్భంగా మరోసారి కామారెడ్డి జిల్లా ప్రజలందరికీ హృదయపూర్వక రథ సప్తమి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట ఈసన్న పల్లి (రామ రెడ్డి) కాలభైరవ స్వామి అభివృద్ధి కమిటీ సభ్యులు, తూర్పు రాజులు, ఎర్రోళ్ల పెద్ద స్వామి, ఆకుగల గంగరాజ్యం గౌడ్, భూక్య తులసిరామ్ సింగ్, శెట్టిపల్లి బైరయ్య, ఎంఢ్రి యల్ ,గోపాల్, బత్తుల రాములు, దేవాలయ ఈవో ప్రభు, ఆలయ పూజారి శ్రీనివాస్ శర్మ, వంశీ శర్మ, లక్ష్మణ్, నాగరాజు పాల్గొన్నారు.

# దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో సర్పంచ్, ఉప సర్పంచ్,పాలకవర్గ సభ్యులకు సన్మానం

**సూర్య రెంజల్**



మండల కేంద్రంలోని గ్రామ దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో సర్పంచ్ తిరుపతి లలిత హన్నశీడ్లు, ఉప సర్పంచ్ చీలం మానస రాకేష్ రెడ్డి లతో పాటు పాలకవర్గ సభ్యులకు ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఆదివారం గ్రామంలోని హనుమాన్,రామ మందిరం ఆలయాలలో ఇటీవల నూతనంగా ఎన్నికైనటువంటి సర్పంచ్ మరియు ఉప సర్పంచ్, పాలకవర్గ సభ్యులకు పూలమాల, శాలువలతో ఘనంగా సన్మానం చేపట్టారు. గ్రామ అభివృద్ధి లో భాగంగా ఆలయాల అభివృద్ధిలో భాగ్యస్వాములై ముందుకు నడపాలని దేవాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మెట్టు రంజిత్ కోరారు. ఈ సన్మాన పొందిన పాలకవర్గ సభ్యులు శ్రీకాంత్,లలిత,పద్మ, రమ్య, సంతోష్, జల లక్ష్మి, గంగాధర్, రాజు, శ్రీనివాస్ లు ఉన్నారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు శరత్, దినేష్, షికారి సాయిలు,రవి, నాగరాజు,సాయిబాబా,సాయిలు, ఇర్ల రాజు, క్రాంతి, సాయిబాబా గౌడ్, సాయికుమార్, భాను,నవీన్,గణేష్ తదితరులు ఉన్నారు.

# ఎల్లారెడ్డి 6వ వార్డ్‌లో ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

## - మహిళలకు బాకీ కార్డులను అందజేసిన బారాస మాజీ ఎమ్మెల్యే జాజాల

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మున్సిపల్ ఎన్నికల సందర్భ ంగా 6వ వార్డు లోఆదివారం మాజీ బారాస ఎమ్మెల్యే జాజాల సురేందర్ ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రచారం చేస్తూ కాంగ్రెస్ బాకీ కార్డులను పంపిణీ చేశారు. కాంగ్రెస్ వాళ్లు ఇంటికొచ్చి ఓటు అడిగితె ఈ బాకీ కార్డు చూపించి ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి ఆ తర్వాత ఓటు అడగాలని సూచించారు. గత ప్రభుత్వంలోమాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ నాయకత్వంలో ఎల్లారెడ్డి పట్టణంలో జరిగిన అభివృద్ధి ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను గుర్తు చేస్తూ కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.మాజీ ఎమ్మెల్యే వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు జలంధర్ రెడ్డి, యువ నాయకుడు బబ్లు ప్రజాప్రతినిధులు, తాజా,మాజీ సర్పంచ్లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అక్కూర్ లో ఉచిత వైద్య శిబిరం

**సూర్య వేల్పూర్**




వేల్పూరు మండలం అక్కూర్ గ్రామంలో భీమ్ గల్ అశ్విని రెడ్డి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఇట్టి వైద్య శిబిరాన్ని సర్పంచ్ జనార్ధన్ ప్రారంభించారు. రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు.ఎండి జనరల్ మెడిసిన్స్ డాక్టర్ వంశీకృష్ణ, పిల్లల డాక్టర్ శ్యామల, ఎండి ఆకాష్ ,పిల్లల డాక్టర్ రామాచారి ,పలు విధాల వైద్యులు అందుబాటులో ఉండి సేవలను అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జనార్ధన్ పంచాయతీ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# భూమి పూజ చేసిన ఉపసర్పంచ్ చిన్నయ్య

**సూర్య బాల్కొండ / ముప్కాల్**




ముప్కల్ మండల కేంద్రంలో కొమ్ముల సాయవ్వ శ్రీనివాస్ ఇచ్చినటువంటి 288 గజాల భూమికి ఆదివారం ఉపసర్పంచ్ చిన్నయ్య ఆధ్వర్యంలో మార్కండేయ మందిర నిర్మాణం కొరకు భూమి పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గురుడు దయానంద్, చిల్క సాయిరాం,సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ తిరుమల ఆలయంలో ఘనంగా రథసప్తమి వేడుకలు

**సూర్య.బీర్కూర్.**



బీర్కుర్ మండలం తిమ్మాపూర్ గ్రామ శివారులోని తెలంగాణ తిరుమల తిరుపతి దేవస్థానంలో ఘనంగా రథసప్తమి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర స్వామిని రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహదారులు పోచారం శ్రీనివాసరెడ్డి ప్రత్యేక పూజలను చేశారు. రథసప్తమి సందర్భంగా స్వామివారిని మాడవీదుల్లో సూర్యప్రభ వాహనంపై తిమ్మాపూర్ కోలాట బృందం ఆధ్వర్యంలో ఘనంగా ఊరేగించారు. స్వయంగా ట్రాక్టర్ నడుపుతూ ఊరేగింపులో మాడవీధులలో కలియతిరిగారు. అనంతరం పూజారులు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్,బీర్కూర్ ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# వేల్పూర్ లో ఓటర్స్ డే

**సూర్య వేల్పూర్**



జాతీయ ఓటర్స్ డే ను పురస్కరించుకొని వేల్పూర్ మండలంలోని ఎమ్మార్వో ఆధ్వర్యంలో ఓటర్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించి ర్యాలీ తీశారు. ఓటు లేని ప్రజాస్వామ్యం ప్రాణం లేని శరీరం లాంటిదని నినాదాలు చేస్తూ ఓటర్స్ డే అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేస్తూ ప్రతి ఓటరు మత కుల ప్రాంత బేధాలు లేకుండా ప్రతి ఒక్కరూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. ఓటు అనేది ప్రజాస్వామ్యానికి గుండె లాంటిదని అన్నారు. ఓటు అనేది నిష్పక్ష పాతంగా ప్రజాస్వామ్యబద్ధంగా వినియోగించుకోవాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీకాంత్, ఆర్ఐ గోపాల్, సీనియర్ అసిస్టెంట్ స్వాతి, జూనియర్ అసిస్టెంట్లు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కోర్టులో న్యాయం సమాజంలో మానవత్వం

**- కులమతాలకు అతీతంగా సీనియర్ హైకోర్టు న్యాయవాది - సేవలు వెలకట్టలేనివని ప్రశంసలు**

**సూర్య , నాగిరెడ్డి పేట్**

కామారెడ్డి జిల్లా లింగంపేటకు చెందిన మొహ్మద్ మోయిన్ అహ్మద్ ఖాద్రి ముస్లిం సమాజంలో జన్మించి, కులమతాలకు అతీతంగా సమాజ హితాన్ని లక్ష్యంగా చేసుకుని సేవలందిస్తున్నారని రాష్ట్ర మాజీ జడ్పిటిసిల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి పేర్కొన్నారు.ప్రస్తుతం హైదరాబాద్ నారాయణగూడలో నివసిస్తూ సీనియర్ హైకోర్టు న్యాయవాదిగా వృత్తిని నిర్వర్తిస్తున్న మొహ్మద్ మోయిన్ అహ్మద్ ఖాద్రి, న్యాయస్థానాల్లో న్యాయసేవలతో పాటు సమాజ సేవలలోనూ ముందుండి నేటి సమాజానికి ఆదర్శప్రాయంగా నిలుస్తున్నారని ఆయన తెలిపారు. ఆదివారం నారాయణ గూడలోని న్యాయవాది కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో మనోహర్ రెడ్డి



మర్యాదపూర్వకంగా న్యాయవాదిని కలిసి, ఆయన చేస్తున్న సామాజిక సేవలను గుర్తించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, సదరు న్యాయవాది కోర్టుల్లో న్యాయవాద వృత్తిని అత్యంత నిబద్ధతతో నిర్వర్తిస్తూ, మరోవైపు కులమతాల మధ్య ఎలాంటి తారతమ్యం లేకుండా సామాజిక సేవలు అందించడం అభినందనీయమన్నారు. ఆలయాల నిర్మాణం, గుడుల అభివృద్ధికి సహకారం అందించడంతో పాటు, పేదలు ఆసుపత్రుల్లో చికిత్స పొందేందుకు అవసరమైన ఖర్చులకు ఆర్థిక చేయూత అందిస్తూ మానవత్వాన్ని చాటుతున్నారని కొనియాడారు. న్యాయవాది చేస్తున్న సేవలు డబ్బుతో కొలవలేనివని, ఇలాంటి వ్యక్తులే సమాజంలో సామరస్యాన్ని, ఐక్యతను పెంపొందిస్తారని పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ మరిన్ని సామాజిక సేవలు చేపట్టాలని కోరుతూ, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో దీర్ఘాయుష్షుతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది సన్నిహితులు, ప్రముఖులు పాల్గొని ఆయన సేవలను అభినందించారు.

# మండల పర్యావరణ పరిరక్షణ కోసం ప్రాణాలర్పిస్తాం

**- మండల జేఏసీ సమావేశం ప్రకటన**

**సూర్య- భిక్కనూరు**

మండల పర్యావరణ పరిరక్షణ కోసం ప్రాణాలైనా అర్పించేందుకు సిద్ధంగా ఉన్నామని, మండల జేఏసీ సభ్యులు చెప్పారు. ఆదివారం మండల కేంద్రంలో మండలంలోని అన్ని గ్రామాల యువకులు, అఖిలపక్ష నాయకులు సమావేశాన్ని నిర్వహించారు. మండల ప్రజలను పట్టి పీడిస్తున్న ప్రధాన సమస్యలైన ఫార్మా కంపెనీలను మండలం నుండి పూర్తిగా తొలగించాలని, కొత్తగా అనుమతి కోరుతున్న ఫ్యూజెన్ హెల్త్ కేర్ ఫార్మా పరిశ్రమకు అనుమతినీ నిరాకరించాలని, కోరుతూ మండల జేఏసీ సమావేశం ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ సమావేశానికిమండలంలో పదికి పైగా గ్రామాల నుండీ ప్రతినిధులు సమావేశంలో పాల్గొన్నారు. ఈనెల ఫ్యూజన్ ఫార్మా కంపెనీ ప్రజాభిప్రాయ సేకరణ కోసం జనవరి 7 న జరిగిన పబ్లిక్ హియరింగ్ లో 18 గ్రామాల ప్రజలు ఏకగ్రీవంగా కొత్త ఫార్మా కంపెనీ ఏర్పాటును తిరస్కరించారు. పాత ఫార్మా కంపెనీనీ కూడా మూసేయాలని డిమాండ్ చేశారు.సమావేశంలో మండల ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి, కాలుష్య కారక



పరిశ్రమలపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా కలయాపన చేస్తున్న ప్రభుత్వ అధికారులు, తాజాగా మరో ఫార్మా పరిశ్రమకు అనుమతులు ఇవ్వాలనుకోవడం అన్యాయమన్నారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ ఆహారాన్ని,నీటిని,గాలిని విష పూరితం చేస్తూ, ప్రజలకు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు.. ప్రభుత్వాల వైఖరికి వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడతామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు కన్నెగంటి రవి, కొండల్ రెడ్డి, విజయ్ కుమార్,నబీ హాజరై మాట్లాడుతూ పారిశ్రామికీకరణకు తాము వ్యతిరేకం కాదనీ, కాలుష్య కారక పరిశ్రమలకు మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ తాము అనుమతి ఇవ్వబోమని స్పష్టం చేశారు. రానున్న కాలంలో ఉద్యమాన్ని బలోపేతం చేయడానికి, గ్రామ గ్రామానా జాక్ కమిటీలు ఏర్పాటు చేస్తామని, వేలాదిమంది ప్రజలను కూడగట్టి కాలుష్య పరిశ్రమలను తరిమేస్తామని జేఏసీ నాయకులు హెచ్చరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మండలానికి కొత్తగా ఫార్మా కంపెనీలు రాకుండా ఉండాలంటే మండలంలోని అన్ని గ్రామాల ప్రజలను, ప్రజా ప్రతినిధులను, యువతను ఏకం చేసి ఫార్మా కంపెనీలు రాకుండా అడ్డుకోవాలని, భవిష్యత్ తరాల కోసం చేసే ఉద్యమంలో ప్రతి ఒక్కరిని కలుపుకొని పోవాలని తీర్మానించారు. అవసరమైతే మిలిటెంట్ తరహా ఉద్యమాన్ని నిర్వహించి మండలం నుండి ఫార్మా కంపెనీలు తొలగించేంతవరకు ఉద్యమాలు కొనసాగించాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని 11 గ్రామాల యువత. మేధావులు. అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ నూతన అధ్యక్షుడిగా చింత గారి శ్రీనివాస్ గుప్తా

**సూర్య కామారెడ్డి జిల్లాప్రతినిధి**




వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కామారెడ్డి గ్రేటర్‌లో కొత్త అధ్యక్షుడు ప్రమాణ స్వీకారం చేశారు. వసంత పంచమి సందర్భంగా సేవా కార్యక్రమాలు కూడా జరిగాయి. . వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కామారెడ్డి గ్రేటర్?లో ఘనంగా ప్రమాణ స్వీకారం కార్యక్రమం జరిగింది. అధ్యక్షుడిగా చింతగారి శ్రీనివాస్ గుప్తా, కార్యదర్శిగా తాటిపల్లి సునీల్ గుప్తా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథులుగా డా. విశ్వనాథ్ శ్రీనివాస్, గవర్నర్ నరాల శ్రీనివాస్ గౌరవ అతిథిగా గట్టు రాణి, వాసవి వాయిస్ గవర్నర్ బాశెట్టి నాగేశ్వర్, రీజియన్ చైర్ పర్సన్ మోటూరి శ్రీకాంత్, జోన్ చైర్ పర్సన్ గా గర్పల్లి శ్రీధర్ ప్రముఖులు హాజరయ్యారు. ప్రమాణ స్వీకారం తర్వాత వసంత పంచమి సందర్భంగా చిన్నారులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంచారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ నిస్వార్థ సేవలతో, ముఖ్యంగా వైశ్య జాతి ఉన్నతికి, సమాజంలో వారి గౌరవాన్ని పెంచడానికి సత్సంకల్పంతో పలు సేవా కార్యక్రమాలు చేపడుతోంది.

# భారీ సంఖ్యలో కాంగ్రెస్ లోకి వలసలు

**-20,వార్డులో బిఆర్ఎస్,బీజేపీకి, షాక్**
**- బుషమ్మ దుర్గయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో చేరిన 300 మంది బిజెపి, బిఆర్ఎస్, నాయకులు**

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి పట్టణంలోని 20వ వార్డు కాలనీకి చెందిన బీజేపీ, బిఆర్ఎస్, నాయకులు ఆ పార్టీకి బిగ్ షాక్ ఇచ్చారు. టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్ర శేఖర్ రెడ్డి, బుషమ్మ దుర్గయ్య,ఆధ్వర్యంలో బీజేపీ,బిఆర్ఎస్, యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పట్ల ఆకర్షితులై బీజేపీ, బిఆర్ఎస్,పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. గోసంగి కాలనీకి చెందిన బీజేపీ పార్టీ యువకులు,రేవంత్ రెడ్డి గారి పాలన బాగుందని అది చూసి మేం పార్టీలో జాయిన్ అవుతున్నామని తెలిపారు, టిపీసీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ. ..రాబోయే మున్సిపల్, ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోనేలా కృషి చేయాలనీ కోరారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్ర మాలు, అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుక వెళ్లాలని అకాంక్షించారు. కాంగ్రెస్ పథకాలు, అభివృద్ధి పనులు. ఈ కార్యక్రమంలో, తాజా మాజీ కౌన్సిలర్లు,సలీం, జూలూరి సుధాకర్, పిడుగు సాయిబాబా ,కాంగ్రెస్ అభ్యర్థి,మదినం బుషమ్మ దుర్గయ్య, నర్సుల మహేష్,బల్ల శ్రీనివాస్, పండు శ్రీకాంత్, మున్నా, శశి, విజయ్, యూత్ నాయకులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం

**సూర్య కామారెడ్డి టౌన్**




కామారెడ్డి జిల్లా కేంద్రంలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని కొత్త బస్టాండ్ చౌరస్తాలో భారీ ఎత్తున జిల్లాఅధికారులు, మున్సిపల్ అధికారులు సిబ్బంది, కాలేజీ ప్రిన్సిపాల్, లెక్చరర్స్ , ఎన్ఎస్ఎస్, ఎన్సిసి సహకారంతో మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించారు, పట్టణంలో భారీ సంఖ్యలో ఒక క్రమ పద్ధతిలో ఏర్పాటు చేసి జాతీయ ఓటరు దినోత్సవాన్ని జరుపుకున్నారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి అదనపు కలెక్టర్ విక్టర్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక స్త్రీ పురుషులు నూతనంగా ఓటు హక్కు నమోదు చేసుకొని, ఓటు యొక్క విలువ తెలుసుకొని ప్రజాస్వామ్య బద్ధంగా ఓటును వినియోగించుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు, ఈ కార్యక్రమానికి ఆర్డిఓ వీణ మున్సిపల్ కమిషనర్, ఎమ్మార్వో, ఐకెపి , మెప్మా పీడీ, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్ కాలేజ్ లెక్చరర్స్ స్టూడెంట్స్ పాల్గొన్నారు.

# తెలంగాణ "మున్నూరు కాపు పటేల్" డైరీ ఆవిష్కరణ...

**- నూతన ప్రజా ప్రతినిధులకు సన్మానం**

**సూర్య కామారెడ్డి టౌన్.**



తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు పటేల్ సంఘం ఆధ్వర్యంలో సర్పంచ్ లకు సన్మాన కార్యక్రమంలో తెలంగాణ మున్నూరుకాపు డైరీ ఆవిష్కరణ చేయడం జరిగింది, బయలుదేరిన కామారెడ్డి జిల్లా గౌరవ అధ్యక్షులు మామిండ్ల అంజయ్యనీలం నరసింహులు ఆధ్వర్యంలో 19 మంది సర్పంచులతో కామారెడ్డి జిల్లా బృందం 25 మండలాలతో రాజంపేట సర్పంచ్ దుబ్బని శ్రీకాంత్, రామారెడ్డి సర్పంచ్ బండి ప్రవీణ్, కొటాలపల్లి సర్పంచ్ ఆకుల శ్యాం పోల్కంపేట్ సర్పంచ్ దివిటి రమేష్ వెల్లుట్ల సర్పంచ్ సాయిలు వెంకటాపూర్ సర్పంచ్ సాయిలు , లింగంపేట్ మండల ప్రెసిడెంట్ లిగుండ బాలకిషన్‌లి, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ లిమామిండ్ల లింగంలి, వీరందరికీ ఘనంగా సన్మానించడం జరిగింది లిఎమ్మెల్సీ మల్క కొమరయ్యలి గారి ఆధ్వర్యంలో లిరాష్ట్ర అధ్యక్షులు పుట్టం పురుషోత్తం రావు పటేల్‌లి గారి ఆధ్వర్యంలో లిమంగళారపు లక్ష్మణ్‌లి లిఈసంపల్లి వెంకన్నలి గారి, ఆధ్వర్యంలో సన్మానాలు ఘనంగా చేయడం జరిగింది... డైరీ ఆవిష్కరణ కార్యక్రమం కూడా అద్భుతంగా జరిగింది.

# దాహార్తిని తీర్చేందుకు బోరును వేయించిన సర్పంచ్

**సూర్య రెంజల్**

గ్రామంలోని ప్రజల దాహార్తిని తీర్చేందుకై బోరును వేయించినట్లు సర్పంచ్ ఎత్తరి మాధవి సాయిలు తెలిపారు. ఆదివారం రెంజల్ మండలంలోని వీరన్న గుట్ట గ్రామ సర్పంచ్ తన నిధులతో గ్రామ ప్రజల దాహార్తిని తీర్చేందుకు బోరును వేయించినట్లు ఆమె తెలిపారు. సర్పంచ్ గా బాధ్యతలు పొందిన తర్వాత గ్రామ ప్రజలకు దాహార్తిని తీర్చేందుకై, గ్రామ అభివృద్ధిలో పనిలో భాగంగా మొదట త్రాగునీటి బోరును వేయించడం జరిగిందని, గ్రామ అభివృద్ధి కోసం కృషి చేయడం జరుగుతుందని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ షాహనాజ బేగం,వార్డు సభ్యులు రాజేష్, బాబర్, ఆబిద్, దేవరాజు, లక్ష్మీ, దేవమ్మ సుజాత, గ్రామ పెద్దలు రాజా గౌడ్, మహమ్మద్, రాజనర్సు, బాబా ఖాన్, ఎత్తరి సాయిలు, రాములు, మల్లయ్య, రాజు, చంటి, ఇమ్రాన్, జాదవ్ రాజు, వెంకటరమణ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# నేడు 77 వ గణతంత్ర్య దినోత్సవం,పౌరులుగా మన బాధ్యతలు ఏమిటి

**- లెక్చరర్ ఉమాశేషారావు వైద్య**

**సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి**

భారతదేశ చరిత్రలో జనవరి 26 కు ఒక ప్రత్యేకమైన రోజు గా గుర్తింపు ఉంది 1950 జన వరి 26న భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి దేశంసంపూర్ణ గణతంత్రంగా అవతరి ంచింది. అప్పటినుండి ప్రతి సంవత్స రం జనవరి 26న గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటు న్నాం. 2026వసంవత్సరంలో జరుపుకునే గణతంత్ర దినో త్సవం 77వది . జాతీయ పండుగగాప్రజాస్వామ్యవ్యవస్థకు ప్రాతిక.ప్రజలే అంతిమ సార్వభౌములని, చట్టానికిఅం దరు సమానమని ఈరోజు గు ర్తు చేస్తుంది.భారత రాజ్యాం గం ప్రపంచ రాజ్యాంగలన్నింటి లోకి పెద్దది. భారత రాజ్యాం గం ప్రతి పౌరుడికి సమాన హ క్కులు,స్వేచ్ఛ ,న్యాయం,సౌభ్రాతృత్వం వంటి విలువలను అందించింది.బలమైన కేంద్రం తో పాటు సాధారణ పరిస్థితి లో సమైక్య వ్యవస్థను సూచిం చింది.దేశాధిపతి రాష్ట్రపతి కూడా ఎన్నిక విధానం ద్వారా ఎన్నుకోబడతాడు. ప్రాథమిక హక్కులతో పాటు,ప్రాథమిక విధులు, ప్రజా సంక్షేమం అనే ది కార్యనిర్వహన శాఖ ను బాధ్యత చేస్తూ అదేశిక సూ త్రాలు,స్వాతంత్ర్య న్యాయశా ఖ ,దేశ ఐక్యతకోసంఏకపౌరస త్వం,లౌకికవిధానం,మైనారిటీ లకు ప్రత్యేక రక్షణలు ఎన్నో లక్షణాల సమూహారం.నేటి



యువత హక్కుల తో పాటు బాధ్యత లను సక్రమంగానిర్వ హించాలి. దేశ ఐక్యత సమగ్ర త, సౌరార్థం కోసం ప్రతి పౌరు డు కృషి చేయవలసిన అవస రం ఉంది. ఈ గణతంత్ర దినో త్సవం యువతలో దేశభ క్తినిపెంపొందించి రాజ్యాంగ విలు వలపై అవగాహనకల్పించాలి. స్వతంత్రసమరయోధుల త్యాగాలనుస్మరిం చుకుంటు అభివృద్ధి చెందిన శక్తివంతమై న భారత దేశ నిర్మాణానికి మ న వంతు బాధ్యత నిర్వర్తించా లన్న సంకల్పాన్ని ఈ జండా సాక్షిగా తీసుకోవాలి.డిగ్రీలు ఉంటాయి.కానీ చట్టాల పట్ల అవగాహన ఉండాలి. ప్రతి ఇంటా రాజ్యాంగ ప్రతి ఉండి, పిల్లలను కూడా చదివించాలి. ఈరోజు న్యూఢిల్లీ రాజ్ పథ్ వద్ద జరిగేగణ తంత్ర్యదినోత్స వ వేడుకలు ప్రపంచవ్యాప్తంగా ఖ్యాతి పొందాయి సైనిక దళా ల పరే వివిధ రాష్ట్రాలసాంస్కృ తిక ప్రదర్శనలు ఆధునిక రక్షణ సామాగ్రి ప్రదర్శన దేశ బలాన్ని వైవిధ్యాన్ని ప్రతిబిం బిస్తాయి రాష్ట్రపతి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి దే లశా న్ని ఉద్దేశించి ప్రసం గించ డం ఈ వేడుకల్లో ముఖ్య ఘ ట్టం రాష్ట్రాలలో కూడా ఇదే విధం గాజరుగుతుంది.రాష్ట్రా ల్లో గవర్నర్లు కేంద్రపాలిత ప్రాం తా లలో లెఫ్టినెంట్ గవర్నర్లు జిల్లా కేంద్రాల్లో జిల్లా కలెక్టర్లు ఆయా శాఖల ప్రత్యేక కార్య దర్శులు అధిపతులు జెండా నుఆవిష్క రించి జాతీయ గీతాన్ని ఆల పిస్తారు. ఈ సంవత్సరం వందే మాతర గీతం 150 సంవత్సరా ల నిండినసందర్భంగాసామూ హిక పూర్తిస్థాయి వందేమాత ర గీతాల పనిచేయాలని తె లంగాణ ప్రభుత్వం ఆదేశిం చింది. రాజ్యాంగాన్ని ద్వేషించే ప్రజలు రాజ్యాంగం పట్ల ప్రతి పౌరుడు అవగాహన పెంచు కోవాలి. రాజ్యాంగాన్ని గౌరవిస్తే దేశాన్ని గౌరవించినట్లే మతా లు,కులాలు, ప్రాంతాలు,జాతు లకు అతీతంగారాజ్యాం గమే రక్ష భారతదేశంలో ఒక సామా న్య కుటుంబం నుంచి వచ్చిన ఏపీజే అబ్దుల్ కలాం ఒక గిరి జన తెగకు చెందినద్రౌపతిము ర్ము, ప్రతిభా సింగ్ పాటిల్, కె.ఆర్ నారా యణన్తో పాటు రాష్ట్ర, స్థా నిక వ్యవస్థలోబడు గుబలహీ న వర్గాలకు ప్రతిని త్యములభిస్తుంది .రాజ్యాంగాన్ని విమర్శించడం మానేయం డి.దాన్ని సం పూర్ణాంగా క్రీయా శీలంగా అమ లు చేయండి.

## గ్రామదేవతకు గంగాభిషేకం

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలం పోచంపల్లి గ్రామంలోని ముత్యాల పోచమ్మ దేవి కి ప్రతి ఏడాది గంగా జలాన్ని తీసుకువచ్చి అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఇందులో భాగంగా ఈ ఏడు కూడా దేవతల దండు అనే అమావాస్య అనంతరం మొదటి ఆదివారం అమ్మవారికి గంగాభిషేకం నిర్వహించడానికి శనివారం రాత్రి గ్రామం నుండి అయిదు గురు వ్యక్తులు కాలినడకన తడపాకల్ గంగకు వెళ్లి గంగాజలాన్ని తీసుకువస్తారు. అనంతరం గ్రామంలోని ఊరేగింపుగా మహిళలు పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని వలగొడుగు ను అలంకరించి గంగాజలాలతో ఊరేగింపుగా వెళ్లి ముత్యాల పోచమ్మ విగ్రహానికి జలాభిషేకాన్ని నిర్వహించి భక్తులు చలి బోనాలు సమర్పించి గ్రామంలోని పాడిపంటలు సమృద్ధిగా ఉండాలని అందరూ సుఖశాంతులతో ఆరోగ్యంగా ఉండాలని కోరుకుం టారు. ముత్యాల పోచమ్మ దేవి నీ వేడుకుంటే ఎన్నో రకాల కోరికలు నెరవేరుతాయని గ్రామస్తుల మరియు పలు రాష్ట్రాల ప్రజల ప్రగాఢ విశ్వాసం. ముఖ్యంగా దేవతల దండు అనే అమావాస్య రోజున దేవతలు లోకంలో సంచరిస్తారని వారు ఉగ్రరూపం దాల్చి ఉంటారని తథానంతరం మొదటి ఆదివారం గంగాజలాలతో అభిషేకాల ను నిర్వహించడం వల్ల దేవతలు శాంతిస్తారనేది నానుడి ఉన్నది. అభిషేకానంతరం అమ్మవారికి నైవే ద్యాలను సమర్పించారు. ఇట్టి కార్యక్రమం గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అలాగే మండలంలోని కొత్తపెల్లి తదితర గ్రామాల్లో కూడా దేవతలకు ఊరేగింపుగా వెళ్లి బోనాలను సమర్పించి మొక్కలను తీర్చుకున్నారు. అదే విధంగా గ్రామంలోని పిల్లలు పెద్దలు సంతోషంగా ఈ సంబరాల్లో పాల్గొని కార్యక్రమాన్ని పూర్తి చేశారు.

## ఎన్నికల కోడ్‌కు ముందే ముమ్మరమైన ప్రచారం

**-బాన్సువాడ మున్సిపాలిటీ మూడో వార్డులో గాజుల రాజేశ్వర్ దూకుడు**

**సూర్య బాన్సువాడ రూరల్.**



ఎన్నికల కోడ్ ఇంకా అమల్లోకి రాకముందే బాన్సువాడ మున్సిపా లిటీలో రాజకీయ వేడి ఒక్కసారిగా పెరిగింది. రానున్న మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని అభ్యర్థులు ఇప్పటి నుంచే ప్రచా రాన్ని ముమ్మరం చేస్తున్నారు. ఈ క్రమంలో బాన్సువాడ మున్సిపాలిటీ మూడో వార్డులో గాజుల రాజేశ్వర్ అధికారికంగా ప్రచారాన్ని ప్రారంభించారు. వార్డులోని పలు కాలనీలు, గల్లీల్లో తిరుగుతూ స్థానిక ప్రజలను నేరుగా కలుస్తూ సమస్యలను తెలుసకుంటు న్నారు. తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, వీధి దీపాలు, పారిశుధ్యం వంటి మౌలిక వసతులపైనే ప్రధానంగా దృష్టి సారిస్తానని ఆయన హామీ ఇస్తున్నారు. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే నాయకుడిగా పనిచేస్తానని, సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతానని గాజుల రాజేశ్వర్ పేర్కొన్నారు. ఎన్నికల కోడ్ అమల్లోకి రాకముందే ప్రచారం ప్రారంభిం చడంతో వార్డులో రాజకీయ చర్చలు జోరందుకు న్నాయి. ముఖ్యంగా యువత, మహిళ ల నుంచి ఆయనకు అనుకూల స్పందన లభిస్తున్నట్లు ప్రచార బృందం తెలిపింది. “మాటలు కాదు… పనులతోనే గుర్తింపు కావాలి” అన్న నినాదంతో ముందుకు సాగుతున్న గాజుల రాజేశ్వర్ ప్రచారం మూడో వార్డులో ఆసక్తికరంగా మారింది. ఇక ఎన్నికల షెడ్యూల్ విడుదలైతే ప్రచారం మరింత ఉధృతం కానుందని రాజకీయ వర్గాలు అంచనావేస్తున్నాయి. ఇప్పటికే అభ్యర్థుల కదలికల తో బాన్సువాడ మున్సిపాలిటీ పరిధిలో ఎన్నికల వాతావ రణం స్పష్టంగా కనిపిస్తోంది.

## ఐదవ రోజు కొనసాగుతున్న లోక కళ్యాణ పూజ

**సూర్య బాల్కొండ / ముప్కాల్**

ముప్కాల్ మండల కేంద్రంలోని వాసవి మాత వైశ్య సంఘం లో ఈ నెల 21 న ప్రారంభం అయిన లోక కళ్యాణ పూజ 5 వ రోజు కు చేరుకుంది. ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, హైదరాబాద్ కు చెందిన భక్తులు మా జ్యోతి జ్వాలను దర్శించుకుంటున్నారు. భక్తుల సమస్యలు, అన్ని రకాల దోషాలను గుర్తించి పూజ ద్వారా పరిష్కరించబడుతున్నాయి. ఉత్తరాఖండ్ గురువులచే భక్తుల సమస్యలకు పరిష్కార మార్గం సూచించబడుతున్నాయి. శక్తి సనాతన్ ట్రస్ట్, నిర్మల్ వారి ఆధ్వర్యంలో కార్యక్రమం జరుగుతుంది. ఈ నెల 31 వరకు లోక కళ్యాణ పూజ జరగనున్నట్లు భక్తులు మా జ్యోతి జ్వాలను దర్శించుకొని అమ్మ అనుగ్రహం పొందాలని ట్రస్ట్ సభ్యులు కోరుతున్నారు.

## మాదిగ ప్రజా ప్రతినిధులకు సన్మానం

**సూర్య-నవీపేట్**



మండల కేంద్రంలో గల ఎస్ఆర్ గార్డెన్ లో మాదిగ జాగృతి సంఘం ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికలలో నూతనంగా ఎన్నికైన మాదిగ ప్రజాప్రతినిధులను ఆదివారం శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానిం చారు. సన్మాన కార్యక్రమంలో ముందుగా మహనీయుల చిత్రపటాలకు దీపారాధన, పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సలహాదా రులు సంతోష్ మారాజు మాట్లాడుతూ. ముందుగా స్థానిక సంస్థల ఎన్నికలలో నూతనంగా ఎన్నికైన మాదిగ ప్రజాప్రతినిధులను అభినందిం చారు. అట్టడుగు వర్గాల రాజకీయ సాధికారతను ప్రశంసించారు. ఆది జాంబవంతుని వారసులైన మాదిగలు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కల్పించిన రాజ్యాంగ హక్కుల ద్వారా గ్రామ ప్రజాప్రతినిధులుగా ఎదిగారని ఆయన పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధులుగా మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించి మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని సూచించారు. మాదిగల ఐక్యత, మాదిగల గొప్ప చరిత్ర, మహానీయుల పోరాటం, త్యాగల గురించి వివరించారు. డిఎస్పి ఎంజెఎస్ సృష్టికర్త డాక్టర్ విశారదన్ మహారాజ్ మాదిగల గురించి చేస్తున్న ఐక్యత వెలకట్టలేనిదని ఆయన చేస్తున్న ఐక్యత పోరాటానికి మన వంతు సహాయ సహకారాలు అందించాలని సూచించారు. మాదిగ జాగృతి సంఘం ఉద్యమాల నేపథ్యం లో ఈ సన్మాన సభ ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ సుమన్ మహారాజ్, సాయినాథ్ మహారాజ్, బాగేంద్ర మహారాజ్, మహేందర్ మహారాజ్, దర్శనం సంతోష్ మాహారాజ్, రమేష్ మహారాజ్, సుధాకర్, తెడ్డు పోశెట్టి, పులి సాయిలు, సర్పంచ్ శ్రీనివాస్, రాజేశ్వర్, ప్రవీణ్, జ్ఞానోద్ధయ్, వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## సర్పంచ్ ను సన్మానించిన కాంగ్రెస్ యువ నాయకుడు

**సూర్య.బీర్కూర్.**

ఇటీవల ఎన్నికైన బరంగేడిగి గ్రామ సర్పంచ్ రెంజర్ల అనిల్ కుమార్ ను కిష్టాపూర్ గ్రామ యువ కాంగ్రెస్ నాయకులు బుజ్జంల భాస్కర్ సన్మానించారు. భాస్కర్ మాట్లాడుతూ ఇటీవల నూతనంగా ఎన్నికైన సర్పంచులను సన్మానించడం జరిగిందని ఆయన తెలిపారు.

## అక్లూర్ లో ఉచిత వైద్య శిబిరం

**సూర్య వేల్పూర్**



వేల్పూరు మండలం అక్లూర్ గ్రామంలో భీమ్ గల్ అశ్విని రెడ్డి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఇట్టి వైద్య శిబిరాన్ని సర్పంచ్ కృష్ణారెడ్డి ప్రారంభించారు. రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు.ఎండి జనరల్ మెడిసిన్స్ డాక్టర్ వంశీకృష్ణ, పిల్లల డాక్టర్ శ్యామల, ఎండి ఆకాష్ ,పిల్లల డాక్టర్ రామాచారి ,పలు విధాల వైద్యులు అందుబాటులో ఉండి సేవలను అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ విజయ కృష్ణారెడ్డి పంచాయతీ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఫార్మా కంపెనీ స్థానాలలో వ్యవసాయ రహిత పరిశ్రమలను నెలకొల్పాలి

**సూర్య- బిక్కనూర్ 02**



ప్రస్తుతం మండల వాసులను వేధిస్తున్న ఫార్మా కంపెనీ లలో కెమికల్ తయారీని మూసివేసి వాటి స్థానంలో వ్యవసాయ రహిత పరిశ్రమలను ఏర్పాటు చేయాలని మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామాభివృద్ధి కమిటీ మాజీ అధ్యక్షుడు తక్కల్ల నరసారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివా రం ఆయన మాట్లాడుతూ ఇటీవల ఫార్మా కంపెనీ కోసం ప్రజాభిప్రాయ సేకరణ చేసిన అధికారులు ప్రజల అభీష్టం మేరకు ఫార్మా కంపెనీలకు అనుమతి ఇవ్వవద్దని, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు ఏకగ్రీవ తీర్మానం చేసి జిల్లా కలెక్టర్ కు తీర్మానాలు పంపిన కంపెనీ పనులు కొనసాగుతుండడం ఆందోళన కలిగిస్తుందని, దీనిని గ్రామ సమస్యగా భావించకుండా మండల సమస్యగా భావించి మేధావులు, శాస్త్రవేత్తలు, అనుభవజ్ఞులైన మండలంలోని పెద్ద చిన్న తారతమ్యం లేకుండా మండల జేఏసీతో పాటు, గ్రామాల వారీగా జేఏసీలు ఏర్పాటు చేసి కెమికల్ పరిశ్రమలకు అనుమతులు ఇవ్వకుండా, ఒకవేళ ఇచ్చిన సమిష్టిగా అడ్డుకునే విధంగా ప్రతి ఒక్కరిని సిద్ధం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. భవిష్యత్తు తరాలను దృష్టిలో ఉంచుకొని ఫార్మా కంపెనీ యజమానులు నల్లమల్ల ప్రాంతంలో వేలాది ఎకరాల స్థలాలలో ఏర్పాటు చేసుకోవాలని, నూతనంగా ఫార్మా కంపెనీలు వస్తే మొదటగా గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు వాటికి వ్యతిరేకంగా పోరాటంలో ముందుండాలని, ఎన్నికలకు ముందు కూడా ఆయా గ్రామాల ప్రజలు ఫార్మా కంపెనీలను తొలగిస్తామని చెబితేనే ఓట్లు వేసి గెలిపించాలని, గతంలో ఫార్మా కంపెనీలు ఇచ్చే గిఫ్టులకు ఆశపడితే భవిష్యత్ అంధకారంగా మారుతుందని, ఫార్మా కంపెనీలు ఏర్పాటు చేయకుండా మరో తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ తరహాలో ఉద్యమానికి సిద్ధం కావాలన్నారు. రాజకీయాలకతీతంగా ఎలాంటి పోరాటాల కైనా మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు ఏకం కావాలని, ఉద్యమం పేరుతో పేరు కోసం కాకుండా భవిష్యత్ తరాల కోసం నిజాయితీగా ఉద్యమాన్ని కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు.